## ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

### జేఎన్ఎస్‌లో టెన్నికాయిట్ 10వ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం

పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 15 : హనుమకొండ జేఎన్ఎస్‌లో తెలంగాణ 10వ రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ స్త్రీ పురుషుల పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రం నుంచి 16 జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నట్లు వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు బీఆర్ అంబేద్కర్, కార్యదర్శులు అల్వాల రాజ్‌కుమార్, గోకారపు శ్యామ్‌కుమార్ తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. టెన్నికాయిట్ రాష్ట్ర పోటీలకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కాగా, జాతీయస్థాయిలో జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అజీజ్‌ఖాన్ కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, రాష్ట్ర టెన్నికాయిట్ కార్యదర్శి వెంకటేశ్ ఎన్ సద్గురు, జిల్లా కోశాధికారి జహూర్, సీనియర్ క్రీడాకారులు ఎడ్ల సురేందర్, వివిధ జిల్లాల కోచ్, మేనేజర్లు పాల్గొన్నారు.

**రెఫరీ భరద్వాజ్‌కు సన్మానం**

ఈ నెల 20 నుంచి 23 వరకు టర్కీలో జరుగనున్న ఎఫ్ఐజీ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ప్రపంచ కప్‌లో రెఫరీగా ఎంపికైన డబ్ల్యూడీజీఏ కోశాధికారి కే భరద్వాజ్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. జేఎన్ఎస్‌లోని జిమ్నాస్టిక్‌హాల్‌లో వరంగల్ జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్(డబ్ల్యూడీజీఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భరద్వాజ్‌ను అభినందించారు. భరద్వాజ్ తన అంతర్జాతీయ రెఫరీ కోర్సును 94.7 శాతంతో విజయవంతంగా పూర్తి చేశారని, జనవరిలో బ్యాంకాక్(థాయ్‌లాండ్)లో తన మొదటి ప్రయత్నంలో కేటగిరీ-3 న్యాయమూర్తిగా ఎంపికైనట్లు డబ్ల్యూడీజీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ రమేశ్‌రావు, సాంబయ్య తెలిపారు. కార్యక్రమంలో కందుల సృజన్‌కాంత్, ఉపాధ్యక్షులు మధుసూదన్, శ్రీనివాస, సోమరాజు, కోచ్‌లు శ్రీమన్నారాయణ, బొడ్డు విష్ణువర్ధన్, రామకృష్ణ పాల్గొన్నారు.

## దాడి ఘటనపై కేసు నమోదు

మడికొండ, మార్చి 15 : మడికొండ పోలీస్ స్టేషన్ పరిధి భట్టుపల్లిలో జరిగిన దాడి ఘటనపై శనివారం కేసు నమోదైంది. ఎస్సై రాజ్‌కుమార్ కథనం ప్రకారం.. భట్టుపల్లికి చెందిన కనుమల్ల ఆకాశ్, మగ్గిడి శ్రవణ్, మారం రాము రాళ్లు, కర్రలతో కొట్టుకుంటుండగా వారిని నిలువరించేందుకు చిట్యాల సమ్మయ్య ప్రయత్నించాడు. దీంతో ఆకాశ్ నీకేంటి సంబంధం అంటూ సమ్మయ్యపై రాయితో దాడి చేశాడు. సమయ్యకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే ఎంజీఎం దవాఖానకు తరలించారు. సమ్మయ్య కుమారుడు ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

**రోడ్డు ప్రమాదంపై..**

మడికొండ శివారులోని రింగ్ రోడ్డుపై ఎల్కుర్తి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై మడికొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 13న ఎండీ సమీర్, ఎండీ అమీర్‌ఖాన్ కలిసి ద్విచక్రవాహనంపై హనుమకొండ నుంచి స్టేషన్ ఘన్‌పూర్‌కు రింగ్ రోడ్డు మీదుగా వస్తుండగా సాయంత్రం ఎల్కుర్తి క్రాస్ వద్దకు చేరుకోగానే షిఫ్ట్ డిజైర్ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108లో దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌ల పంపిణీ

యూనిఫామ్స్ అందజేస్తున్న తిరుపతిరెడ్డి

హసన్‌పర్తి, మార్చి 15 : మండలంలోని నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాలకు తన వంతు సాయంగా స్వంత ఖర్చులతో యూనిఫామ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే, పాఠశాలకు రూ.2లక్షల విలువగల ఫర్నిచర్‌ను అందజేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి చవితే అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చన్నారు. అనంతరం తన చిన్ననాటి వ్యాయామ ఉపాధ్యాయుడు పీ సాంబమూర్తిని సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే వాసంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

**PLOT FOR SALE**

★ జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.
NT-330714

**శ్రీ లక్ష్మీప్రసన్న రియల్ ఎస్టేట్స్**

★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-000

**WANTED**

★Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903
NTW-000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# వినియోగదారులకు అవగాహన తప్పనిసరి

**జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే**

నయీంనగర్ : మాట్లాడుతున్న క్షమాదేశ్ పాండే

హనుమకొండ : మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

నయీంనగర్, మార్చి 15 : వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే అన్నారు. శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని సఖీసెంటర్‌లో జిల్లా వినియోగదారుల సలహా సంఘం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా మహిళలకు వినియోగదారుల చైతన్య సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల రక్షణ చట్టం గురించి వివిధ రకాలుగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు డబ్బు చెల్లించి ఏదైనా వస్తువును కొనుగోలు చేసినప్పుడు అది నాణ్యత లేకపోయినా, కల్తీ జరిగి నష్టపోయినా పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. వినియోగదారుల రక్షణ చట్టాన్ని అమలు చేయడానికి మూడంచెల న్యాయ వ్యవస్థ దేశంలో పనిచేస్తున్నదన్నారు. మహిళలు ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ వినియోగదారులు నష్టపోయినప్పుడు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్ లైన్ నెంబర్ 1915కి ఫోన్ చేసి సలహాలు సూచనలు పొందవచ్చన్నారు. అలాగే, వాట్సాప్ నెంబర్ 8800001915 మెసేజ్ పంపి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. భారతీయ ప్రమాణాల సంస్థ బీఐఎస్ కేర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఐఎస్ఐ మార్క్ కలిగిన వస్తువుల వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల్లో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఓరుగల్లు వినియోగదారుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు కే దామోదర్, సెక్రటరీ యుగేందర్, హనుమకొండ పీడీ పీవో విశ్వజ, ఇందిరా, రవీందర్, వనిత, చేరాలు, హైమావతి, శ్రీదేవి, విజయలక్ష్మి, సునీత, భారతి, అనూష, రమ, రాజ్యలక్ష్మి, సృజన పాల్గొన్నారు.

**కలెక్టరేట్‌లో..**

హనుమకొండ : కలెక్టరేట్‌లోని మిని సమావేశ మందిరంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించారు. సివిల్ సప్లయ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. స్థిరమైన జీవన విధానానికి న్యాయమైన పరివర్తనపై చర్చించారు. వినియోగదారుల ఫోరం ప్రెసిడెంట్ రతన్‌సింగ్, సభ్యులు డీసీఎస్‌వో డీ కొమురయ్య, ఎల్ డీఎం శ్రీనివాస్, సివిల్ సప్లయ్ శాఖ సూపరింటెండెంట్ పీ రోజారాణి, సీఎస్ఐ ఎం సదానందం, ఎండీ ఇస్మాయిల్, రంజిత్ రెడ్డి, శ్రీఫణి, ఐలయ్య పాల్గొన్నారు.

**కాకతీయ డిగ్రీ కాలేజీలో..**

హనుమకొండ చౌరస్తా : వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని కేడీసీ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బీ కవిత అన్నారు. హనుమకొండలోని కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోత్ దేవీలాల్ ఆదేశాల మేరకు వినియోగదారుడి హక్కుల సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కే శ్రీదేవి, బీ రాజేందర్ ప్రసంగిస్తూ వినియోగదారులు తాము కొనే ప్రతి వస్తువు నాణ్యతపై హక్కు కలిగి ఉండాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఒకరి మృతి

ఆత్మకూరు/వర్ధన్నపేట, మార్చి 15 : కటాక్షపురం శివారులో శుక్రవారం రాత్రి డివైడర్‌ను ఢీకొని గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నాగశివ(27) ములుగు జిల్లాకు చెందిన సిద్దు రాజు వద్ద ఇసుక లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం తన స్వగ్రామానికి బైక్‌పై వస్తుండగా మార్గ మధ్యలో కటాక్షపురం శివారులో ఎదురుగా వస్తున్న భారీ వాహనం లైట్ ఫోకస్‌తో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. బలమైన గాయాలైన అతడిని పోలీసులు 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా, మృతుడి స్వగ్రామం కొత్తపల్లిలో అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. నాగశివ స్నేహితులతో పాటు గ్రామానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని బైక్‌ర్యాలీ నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్ ఖన్నా, ఇతర గ్రామ ప్రముఖులు పరామర్శించారు.

## రైలు ఎక్కబోతూ జారిపడి రైల్వే ఉద్యోగి మృతి

జమ్మికుంట, మార్చి 15 : జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కబోతూ ప్రమాదవశాత్తు జారిపడి కొమురయ్య అనే రైల్వే ఉద్యోగి మృతి చెందాడు. అతడి స్వగ్రామం హనుమకొండ జిల్లా సోమిడి గ్రామం. మృతుడు బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ పరిధిలో గ్యాంగ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో జమ్మికుంటలో రైలు ఎక్కేందుకు వచ్చాడు. దానాపూర్ జనరల్ బోగిలో ఎక్కే క్రమంలో కాలు జారి ప్లాట్‌ఫామ్‌పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కాజీపేట రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం

మడికొండ, మార్చి 15 : భట్టుపల్లిలో కానిస్టేబుళ్లు గోవర్ధన్, ఎండీ నవీద్ అలీ పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో గ్రామానికి చెందిన మగ్గిడి మహేందర్ దుకాణంలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నాడని తెలిసి తనిఖీలు చేశారు. దీంతో రూ.5,340 విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మడికొండ పోలీస్ స్టేషన్‌లో మహేందర్‌పై కేసు నమోదు చేశారు.

## కృతిమ మేధస్సును సద్వినియోగం చేసుకోవాలి

- డీఈవో వాసంతి
- జిల్లాలోని పలు స్కూళ్లలో ఏఐ బోధన కార్యక్రమాలు ప్రారంభం

ఐనవోలు: కక్కిరాలపల్లి పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఈవో వాసంతి

ఐనవోలు, మార్చి 15 : కృతిమ మేధసు కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఈవో వాసంతి సూచించారు. మండల కేంద్రంలోని కక్కిరాలపల్లి జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కృతిమ మేధస్సు కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ 3,4,5 తరగతుల్లో సీ, డీ గ్రేడ్ విద్యార్థులకు కృతిమ మేధస్సు కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ ద్వారా సులువైన మార్గంలో విద్యను బోధించనున్నట్లు తెలిపారు. దీంతో సీ, డీ గ్రేడు విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందన్నారు. 10వ తరగతి విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంవో శ్రీనివాస్ ఎంఈవో ఆనందం, హెచ్ఎంలు రామకృష్ణ, కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ కంజర్ల రమేశ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్లు సుభద్ర, స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ముల్కనూరులో..**

భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూరు ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధస్సు గదిని ఎంఈవో మారెపల్లి సునీతారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థులు స్వయంగా భాషా సామర్థ్యాలు సాధన చేసి ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర కాంప్లెక్స్ హెచ్ఎం పోలవేని రవి ప్రకాశ్, పాఠశాల హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు కొమురయ్య, రాజ్య ప్రభ, శ్రీదేవి, రాధిక, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజునాయక్, సీఆర్పీ హిమాసాగర్ పాల్గొన్నారు.

**దేవునూరులో..**

ధర్మసాగర్ : మండలంలోని దేవునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధా తరగతులను ఎంఈవో రాంధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కృత్రిమ మేధా తరగతుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ధర్మప్రకాశ్, స్కూల్ హెచ్ఎం రవీందర్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొండపర్తి పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో తనిఖీ

**'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్**

కొండపర్తిలో మెడికల్ స్టోర్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

ఐనవోలు, మార్చి 15 : కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో అప్పయ్య శనివారం తనిఖీ చేశారు. ఈ నెల 12 'నమస్తే తెలంగాణ'లో సమయపాలన పాటించని పీహెచ్‌సీ డాక్టర్లు, సిబ్బంది శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన డీఎంహెచ్‌వో అప్పయ్య మండల కేంద్రంలో కొండపర్తి పీహెచ్‌సీని పరిశీలించారు. ఈ మేరకు రికార్డులు, మెడిసిన్ స్టాక్ రూం, పీహెచ్‌సీ పరిసరాలను పరిశీలించారు. నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పీహెచ్‌సీలో విద్యుత్ సమస్య ఉన్న విషయం తన దృష్టికి సిబ్బంది తీసుకవచ్చారని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని డీఎంహెచ్‌వో తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

**వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి**

నయీంనగర్ : వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో అప్పయ్య సూచించా. న్యూశాయంపేటలోని షైన్ స్కూల్ ఇంటర్ పరీక్షల కేంద్రంలోని ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆయన సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం వనమాల కనిపర్తిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, తరాలపల్లిలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో వేసవి జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అలాగే, కడిపికొండలోని పీహెచ్‌సీని సందర్శించి, రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు జ్ఞానేశ్వర్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న సీఎం

- రేవంత్ రెడ్డిని గద్దె దించుతాం
- ఎంఈఎఫ్ జాతీయ కార్యదర్శి కుమ్మరి రాజయ్య
- కొనసాగుతున్న రిలే దీక్షలు

హనుమకొండ : మాట్లాడుతున్న కుమ్మరి రాజయ్య మాదిగ

హనుమకొండ, మార్చి 15 : అసెంబ్లీ సాక్షిగా మాటిచ్చి మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని గద్దె దించడం ఖాయమని మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కుమ్మరి రాజయ్య మాదిగ హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్కు వద్ద చేపడుతున్న రిలే దీక్షలు శనివారం ఏడో రోజుకు చేరాయి. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అధ్యక్షతన జరుగుతున్న దీక్షలో ముఖ్యఅతిథిగా కుమ్మరి రాజయ్య హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే మాదిగ జాతి ఇన్నేళ్లు మోసపోయిందన్నారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ విషయంలో చాలా సార్లు కాంగ్రెస్ పార్టీ కమిషన్లు వేసిందని, అమలు చేయాలని నివేదికలు వచ్చినా అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీలో మల్లికార్జున్ కార్గే మొదలుకొని రేవంత్ రెడ్డి వరకు అయిష్టంగానే వర్గీకరణ చేయడానికి సిద్ధమయ్యారని, వర్గీకరణ చేయడం ఇష్టం లేనందునే మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో వాటా ఇవ్వకుండా 2 శాతం వాటా తగ్గించారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంద రాజు, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్, మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొత్తూరి ప్రభాకర్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శులు తిప్పారపు మల్లేశ్, మంద స్వరాజ్, జూపాక రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇనిగల రాజు, ఇనిగాల సతీశ్, సిద్దెంకి రాజు, వస్కుల నాగరాజు, మంద భిక్షపతి, కుమ్మరి వెంకటస్వామి, పోలు శ్యామ్ ముదిరాజు, జెరిపోతుల భిక్షపతి పాల్గొన్నారు.

**ఆత్మకూరులో..**

ఆత్మకూరు : విద్య, ఉద్యోగాల్లో మాదిగలకు తగిన వాటా లభించేలా ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రఘు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఐదు రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ముల సురేశ్, పెండెల భిక్షపతి, అర్షం రామకృష్ణ, సంజీవ్, తుడుం రమేశ్, ఎలుకటి ప్రభాకర్ పాల్గొన్నారు.

**ఐనవోలులో..**

ఐనవోలు : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరాయి. మండలాధ్యక్షుడు చింత అశోక్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో వనమాలకనపర్తి, నందనం, ఐనవోలు గ్రామాలకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు దేవాదాసు, మండల నాయకులు ఆరోగ్యం, ఏలియా, బాబు, రాజు, కుమార్, ఎల్లస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు : రిలే నిరాహార దీక్షలో నాయకులు

ఐనవోలు : మండల కేంద్రంలో..

## బాధిత కుటుంబానికి వినయ్‌భాస్కర్ పరామర్శ

వనమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

హసన్‌పర్తి, మార్చి 15 : మండల కేంద్రానికి చెందిన బస్సు కూరి వనమ్మ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, పులి రజనీకాంత్, దీకొండ భిక్షపతి తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తకు చల్లా పరామర్శ

శ్రీధర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు, మార్చి15 : మండలంలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాకాని శ్రీధర్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ మేరకు దవాఖానలో చికిత్స పొందుతున్న అతడిని శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం నిధులు కేటాయించాలి

హనుమకొండ, మార్చి 15: రాష్ట్ర బడ్జెట్లో గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం నిధులు కేటాయించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గొర్రెల కాపరులందరికీ రూ.రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన మాటను అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు కట్టిన డీడీలను వాపసు చేసి మోసం చేసిందన్నారు. గొర్రెలు చనిపోతే బీమా, ప్రమాదవశాత్తు మృతిచెందిన గొర్ల కాపర్లకి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, 50 ఏళ్లు దాటిన గొల్ల కురుమలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, గొర్రెల మేత కోసం ప్రతి గ్రామంలో 20 ఎకరాలు భూమిని కొని ఇవ్వాలని డిమాండ్ చేశారు.


విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

## ఫాదర్ కొలంబో సేవలు మరువలేనివి

ధర్మసాగర్, మార్చి 15 : ఫాదర్ కొలంబో సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య అన్